# మా మద్దతు కేటీఆర్‌కే

- బెడబుడిగ జంగాల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల యాదగిరి
- బీఆర్ఎస్ నాయకులకు ఏకగ్రీవ తీర్మానాలు అందజేత
- బద్దెనపల్లిలో ఎస్సీ దళిత బుడిగజంగాల ఆత్మీయ సమ్మేళనం, భారీ ర్యాలీ



మంత్రి కేటీఆర్‌కు మద్దతు తెలుపుతూ చేసిన తీర్మాన పత్రాలను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, సీనియర్ నేత బొల్లి రామ్మోహన్‌కు అందజేస్తున్న సభ్యులు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 15: పేదల కన్నీళ్లు తుడిచి.. బాధలు తీర్చిన బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉందామని బెడబుడిగ జంగాల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల యాదగిరి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని ఫంక్షన్‌హాల్‌లో ఎస్సీ దళిత బెడబుడిగ జంగాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా బద్దెనపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. తర్వాత ర్యాలీగా సమ్మేళానికి వెళ్లారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ, రాష్ట్రంలో బెడబుడిగ జంగాలకు బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ అండగా నిలిచారన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు సహకరిస్తూ, అన్నివిధాలా వెన్నంటే ఉంటున్న బీఆర్ఎస్ పార్టీకీ అండగా ఉందామని ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ప్రకటించారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో గంపగుత్తగా కారు గుర్తుకు వేస్తామని కరతాలధ్వనులతో తీర్మానం చేశారు. అనంతరం సమ్మేళనానికి హాజరైన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, సీనియర్ నేత బొల్లి రామ్మోహన్‌కు ఏకగ్రీవ తీర్మాన పత్రాలు అందజేయగా, వారు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, పుర్మాణి రాంలింగారెడ్డి, పడిగెల రాజు, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయకులు గుగ్గిళ్ల అంజయ్యగౌడ్, సిలువేరి నర్సయ్య, ఆవునూరి వెంకటరాములు, నీరటి బాబు, బుడిగజంగాల నాయకులు చింతల వెంకటేశ్, రంగయ్య, సంధ్య, నాంపల్లి, రవి, దుర్గయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.




ఆత్మీయ సమ్మేళనానికి ర్యాలీగా వెళ్తున్న బుడిగజంగాల సంఘాలు సభ్యులు



ముస్తాబాద్‌లోని ఏఎంఆర్ గార్డెన్‌లో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

# రామన్నకే పట్టంకడుదాం

- మరింత అభివృద్ధి చేసుకుందాం
- చిల్లర రాజకీయ పార్టీల నేతలకు ఓటుతో గుణపాఠం చెబుదాం
- ముఖ్య కారకర్తల సమావేశంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన రవీందర్‌రావు

ముస్తాబాద్, నవంబర్ 15: 'అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి రామన్నకే మరోసారి పట్టంకడుదాం.. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం' అని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్‌లో బుధవారం పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు మంత్రి కేటీఆర్ చొరవతో గ్రామాల్లో పూర్తయిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటి ప్రచారం చేసి కేటీఆర్‌కు భారీ మెజార్టీ అందించాలని కోరారు. చుక్క నీరు.. పనులు లేక నాడు పడిన ఇబ్బందులను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. తొమ్మిదిన్నర ఏండ్లల్లోనే జిల్లాలో జరిగిన మార్పులు, కనిపిస్తున్న అభివృద్ధిని వివరించి ఓటు అభ్యర్థించాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాల్లోని సుమారు 250మంది యువకులు బైక్ ర్యాలీగా వచ్చి కొండూరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, సర్పంచ్ గాండ్ల సుమతి, పీఏసీఎస్ చైర్మన్లు తన్నీరు బాపురావు, అన్నం రాంజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నమనేని పూర్ణచందర్‌రావు(చందు), డాక్టర్ చంద్రశేఖర్‌రావు, తన్నీరు గౌతంరావు, నాయకులు సర్వర్‌పాషా, మేర్గు యాదగిరిగౌడ్, నర్సంగరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మేర్గు రాజేశంగౌడ్, నాయకులు సంతోష్‌రావు, నరసింహారెడ్డి, సర్వర్‌పాషా, దేవయ్య, కొమ్ము బాలయ్య, సంతోష్‌రావు, చెవుల మల్లేశ్‌యాదవ్, బత్తుల అంజయ్య, మట్ట రాణి, దబ్బెడ రేణుక, కుర్ర సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ భవన్‌లో స్థానిక 22వ వార్డుకు చెందిన యువకులను కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

# కాంగ్రెస్‌కు బిగ్‌షాక్

- బీఆర్ఎస్‌లో చేరిన యువ నాయకులు
- కండువా కప్పి ఆహ్వానించిన జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 15: సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. స్థానిక 22వ వార్డుకు చెందిన 50మందికి పైగా యువకులు బీఆర్ఎస్ నేత కల్లూరి మధు ఆధ్వర్యంలో పార్టీలో చేరగా, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా సిరిసిల్ల పట్టణానికి చెందిన పలువురు ముస్లిం మైనార్టీ యువకులు బీఆర్ఎస్‌లో చేరగా, రాష్ట్ర నేత చీటి నర్సింగరావు కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. కార్యక్రమంలో టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకుడు కల్లూరి మధు, బీఆర్ఎస్వై నాయకులు కత్తెర వరుణ్, పంగ మధు, మునీర్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన యువకులతో బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు

# బీఆర్ఎస్‌లోకి శ్రీనివాస్, కార్తీక్‌రెడ్డి

కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్

ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట, నవంబర్ 15: ముస్తాబాద్ బీజేపీ మండలాధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు అమాత్యుడు రామన్న గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం జిల్లా కార్యదర్శి దూస శ్రీనివాస్ బుధవారం కేటీఆర్ సిరిసిల్ల పర్యటన సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరారు. ఇటీవల పోతుగల్‌కు చెందిన పలువురు యువ నాయకులు, ప్రస్తుతం దూస శ్రీనివాస్, కార్తీక్‌రెడ్డి కమలం వీడి బీఆర్ఎస్‌లో చేరడడంతో బీజేపీకి ఎన్నికల వేళ గట్టి ఎదురుదెబ్బ తగిలింది.




కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు దూస శ్రీనివాస్, కస్తూరి కార్తీక్‌రెడ్డి

# ముగిసిన ఉపసంహరణలు

బరిలో 37 మంది అభ్యర్థులు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ బుధవారంతో ముగిసింది. జిల్లాలోని రెండు నియోజకవర్గాల అసెంబ్లీ స్థానాల్లో మొత్తం 37మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. సిరిసిల్ల అసెంబ్లీ స్థానంలో 23మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా, ఇద్దరు ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం 21మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వేములవాడ నియోజకవర్గ అసెంబ్లీ స్థానంలో 22 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా, అందులో రెండు నామినేషన్లు తిరస్కరించారు. నలుగురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా 16మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.

## సిరిసిల్ల నియోజకవర్గం నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే..

కల్వకుంట్ల తారకరామారావు (బీఆర్ఎస్), కొండంకర్ణా మహేందర్‌రెడ్డి (కాంగ్రెస్), రాణిరుద్రమరెడ్డి (బీజేపీ), పిట్టల భూమేశ్ (బీఎస్పీ), లగిశెట్టి శ్రీనివాస్ (స్వతంత్ర), కేసుగాని పరమేశ్వరీ (ధర్మసమాజ్ పార్టీ), గౌటె గణేశ్( శివసేన), రాగుల రాములు (ఆబాద్ పార్టీ), దోసల చంద్రం (ఇండియా ప్రజాబంధు), ద్యాప దేవయ్య (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), రెడ్డిమల్ల శ్రీనివాస్ (ఆర్‌పీఐ అథవాలే), పత్తిపాక సురేశ్ (ఆల్‌ఇండియా పార్వర్డ్ బ్లాక్), కొండ రవికాంత్ (అలయెన్స్ డెమోక్రటిక్ పార్టీ), ఇండిపెండెంట్లుగా రిక్కమల్లె మనోజ్, తాటిపాముల శ్రీనివాస్, అన్నారం సాయికుమార్, దొనికెని కృష్ణ, బుసాపురం ప్రవీణ్, నక్క హరీశ్, జంగిడి మధు, కోడూరి బాలలింగం ఎన్నికల బరిలో నిలిచారు.

## వేములవాడ నియోజకవర్గం నుంచి..

చల్మెడ లక్ష్మీనరసింహారావు (బీఆర్ఎస్), ఆది శ్రీనివాస్ (కాంగ్రెస్), చెన్నమనేని వికాస్‌రావు (బీజేపీ), గోలి మోహన్ (బీఎస్పీ), గుగ్గిళ్ల రవీందర్ (ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్), గడ్డం హరీశ్ (ధర్మసమాజ్‌పార్టీ), జక్కని భూపతి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), అఖిల్ మహ్మద్ (అలయెన్స్ డెమోక్రటిక్ పార్టీ), ఇండిపెండెంట్లుగా జింక శ్రీనివాస్, గుడిసె మోహన్, కట్కూరి ఎనోస్, అంగూరి రంజిత్, పుప్పాల మోహన్, రవి నాయిని, అజమీర్ రమేశ్‌బాబు, మెర్పుల రాకేశ్ నామినేషన్ దాఖలు చేశారు.